www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 5 జనవరి 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఆర్‌టిఒ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-నెల్లూరు : రవాణ శాఖ నియమనిబంధనలకు విరుద్ధంగా అతి వేగంగా వాహనాలను నడుపుతూ నగరంలో పట్టణ సర్వీసులు ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్ సమస్యకు కారణ మవుతూ వాహనాలపై ఆర్‌టిఒ అధికారులు ఖోరడా ఝళిపించారు. గురువారం నగరంలోని కొండాయ పాలెం గేట్ సెంటర్ వద్ద ఆర్‌టిఒ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు స్వప్నిల్ కుమార్ రెడ్డి,రఘు వర్ధన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

మున్సిపల్ కార్మికులకు

ప్రభుత్వం నమ్మక ద్రోహం

సమస్యల పరిష్కారంలో సిఎం మొండి వైఖరి -కొనసాగుతున్న సమ్మె

నెల్లూరులో మున్సిపల్ కార్మికుల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రతిపక్ష హోదాలో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సమయంలో, ఎన్నికల ప్రచార సభల్లో ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు చేసిన హామీలను అమలు చేయకుండా నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని నెల్లూరు నగర మాజీ డిప్యూటీ మేయర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు విమర్శించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి 10వ రోజుకు చేరింది. ఈ క్రమంలో నగర లోని నవాబుపేట ప్రాంతంలోని జలకన్య విగ్రహం నుంచి పప్పుల వీధి మీదుగా ఏబిఎం కాంపౌండ్ వరకు మున్సిపల్ కార్మికులు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికుల్లో అధికంగా దళిత, గిరిజనులు ఉన్నారన్నారు. వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతుంటే వారిపట్ల మొండిగా వ్యవహరిస్తూందన్నారు. వైసిపి ప్రభుత్వం పేర్కొనట్లు సామాజిక సాధికారత అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ కార్పోరేషన్‌లో పనిచేస్తున్న వీధిలైట్ల కార్మికులు, ఇంజనీరింగ్ సెక్షన్ వర్క్ ఇన్స్‌పెక్టర్లు సైతం సమ్మెబాటపట్టారన్నారు. ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికుల పట్ల చిత్త శుద్ధి ఉంటే మున్సిపల్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సామాజిక సాధికారత యాత్ర చేస్తుందని, ఆయాత్ర దేనికోసమని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులు నూటికి నూరు శాతం దళితులు, గిరిజనులు మాత్రమే అన్నారు. వారిపట్ల మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడుతూ దళితులు గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ఉంటే మున్సిపల్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఇంకా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, భాగ్యమ్మలు ప్రసంగించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె పెంచల నరసయ్య, సిఐటియు నాయకులు అల్లాడి గోపాల్, పి సూర్య నారాయణ, చెంగయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బీపీ నరసింహ, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)నగర కార్యదర్శి కత్తి పద్మ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి కామాక్షమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుజాతమ్మ, నగర అధ్యక్ష కార్యదర్శులు సునీల్,అశోక్, నాయకులు సుబ్బు, జయ కుమార్, బాలు, కష్ణ,ముని మోహన్ బాబు, షబ్బీర్, మరియన్న, మహేష్,వంశీ, వర్క్ ఇన్స్పెక్టర్స్ నాయకులు శివ, కిరణ్,రియాజ్, యూనియన్ సభ్యులు లోకేష్,వజ్రమ్మ, కొండమ్మ, భాగ్యమ్మ ఉన్నారు.

కందుకూరు : ఎఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ బొమ్మ వద్ద మున్సిపల్ కార్మికుల సమ్మె జరుగుతోంది. ముగింపు సందర్భంగా గురువారం మానవహారం జరిగింది. వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్కే గౌస్‌మాట్లాడారు. ఏఐటిసి నాయకులు నాగేశ్వరరావు ఏఐటీయూసీ మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు రమణమ్మ సిఐటియు నాయకులు శేషమ్మ ఎద్దు కొండమ్మ పాల్గొన్నారు.

కందుకూరులో....

19న తిరుపతిలో

గ్రేడ్ -2 జెఎల్‌ఎంల మహాధర్నా

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి-నెల్లూరు : 19న తిరుపతిలో జరిగే గ్రేడ్2 జెఎల్‌ఎంల (ఎనర్జీ అసిస్టెంట్లు) మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. గురువారం గ్రేడ్2 జెఎల్‌ఎంలు(ఎనర్జీ అసిస్టెంట్లు) రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం సమావేశం యుఇఇయు నాయకులు రసూల్ అధ్యక్షతన నగరంలోని డాక్టర్ జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనర్జీ అసిస్టెంట్లు విద్యుత్ ఉద్యోగులేనని తెలిపారు. డిస్కంల నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర వ్యాపితంగా 7,329మంది రిక్రూట్‌మెంట్ అయ్యారన్నారు. వీరికి జీతభత్యాలు డిస్కంలు చెల్లిస్తున్నాయన్నారు. ఎస్ఆర్‌లు డివిజన్‌లో కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంట్రోల్‌లో ఉంటాయని తెలిపారు. వీరు సెక్షన్ ఆఫీసర్ కంట్రోల్‌లో పనిచేస్తుం టారన్నారు. అందువల్ల డిపార్ట్‌మెంట్లు జూనియర్ లైన్‌మెన్లకు వర్తించు అన్నీ అలవెన్స్‌లు, బేసిక్ వీరికి వర్తింపు చేయాలని, రెండేళ్లకే ప్రొబిషనరీ డిక్లరీ చేయాల్సి ఉండగా నాలుగున్నర సంవత్సరమైనా చేయక పోవడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమని విమర్శించారు. ఎనర్జీ అసిస్టెంట్లకు ప్రొబిషనరీ డిక్లర్ చేసి ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు మాట్లాడుతూ గ్రేడ్2 జెఎల్‌ఎంలు విధి నిర్వహణలో రాష్ట్ర వ్యాపితంగా 212మంది చనిపోయారన్నారు. వారందరికీ వర్క్‌మెన్ కాంపెన్‌జేషన్ కుటుంబంలో ఒకరికి జెఎల్‌ఎం ఉద్యోగం ఇవ్వాలని కోరారు. పై డిమాండ్ల సాధన కోసం జనవరి 19వతేదీ తిరుపతిలోని ఎస్‌పి డిసిఎల్ ఆఫీసు ఎదుట మహాధర్నా నిర్వహిం చనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా పి.పెంచల ప్రసాద్, అంబటి సుధీర్ నెల్లూరు జిల్లా, సి. అశోక్‌కుమార్ కడప, డి.నారాయణరావు గుంటూ రు, ఎస్‌కె రసూల్ నెల్లూరు, ఎం.వెంకటరమణ కడప, జి.అప్పలరాజు విశాఖ పట్నం, పి.రాజశేఖర్ ఎన్‌టిఆర్ జిల్లా, పూర్ణ చంద్ర, సత్యనారాయణ, విజయవాడ, పి.హరి ఆత్మకూరు, శ్రావణ్‌కుమార్ కావలి, ఎం. వెంకటేశ్వర్లు కోవూరు, వై. సునీల్‌కుమార్ నెల్లూరు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యుఇఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

తోటపల్లిగూడూరు : పెన్షన్ పెంపు ప్రక్రియ చారిత్రాత్మకమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తోటపల్లిగూడూరు ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ పత్యూష రెడ్డి అధ్యక్షతన జరిగిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాద యాత్రలో పెన్షన్ రూ.3 వేలు చేస్తానని ఇచ్చిన హామీని సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సిఎం జగ న్మోహన్‌రెడ్డిని, సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం తనను వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. ఎంపిపి ఉప్పల స్వర్ణలత, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ శంకరయ్య గౌడ్, జెడ్‌పిటిసి శేష మ్మ, సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్ర బాబు, ఎఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, డిఎల్డిఒ వసుమతి, తహశీల్దార్ లావణ్య ఉన్నారు.

నెల్లూరు : ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు విజయ డైరీ చైర్మన్ శ్రీ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనల మేరకు 41వ డివిజన్ కార్పొరేటర్‌కొవ్వా కోలు విజయలక్ష్మి 41వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జి కువ్వా కోలు బాబ్జి యాదవ్ ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేశారు.

తోటపల్లి గూడూరులో మాట్లాడుతున్న మంత్రి 'కాకాణి'

ఉలవపాడు : మధ్య దళారీ వ్యవస్థ లేకుండా వాలంటీర్ ద్వారా నేరుగా లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసే ప్రభుత్వం మనదేనని ఎంఎల్ఎ మానుగుంట మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. నాడు ఉలవపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఎంపీడీవో ఎన్ విజయ అధ్యక్షతన జరిగింది.

శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యుల ప్రచారం

నెల్లూరు అర్బన్ : ఒక్కడే ఒంటరిగా కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 1వ డివిజన్ 3, 4వ మైలు, అశోక్ నగర్ ప్రాంతాలోల కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ గురువారం విస్తత ప్రచారం నిర్వహించారు. ఆ ప్రాంతాల్లో పొలం పనులు చేసుకుంటున్న పలువురు కూలీల వద్దకు వెళ్లి సుజితమ్మ టిడిపి కరపత్రాలను అందజేశారు. మరోవైపు కోటంరెడ్డి ఇద్దరు కుమార్తెలు లక్ష్మీ హైందవి, సాయి వైష్ణవి గ్రామాల్లో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నారు.

మున్సిపల్ కార్మికుల అరెస్టు సరికాదు

నెల్లూరు : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు శాంతియుతంగా సమ్మె చేస్తున్న వారి పట్ల ప్రభుత్వ అధికారులు రెచ్చగొట్టే ధోరణి అవలంభించడం, వారిని అరెస్టు చేయడం అని వెంటనే వారిపై పోలీసు కేసులు ఉపసంహరించుకోవాలని ఎఐఎఫ్‌టియు (ఎన్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఈ మేరకు ఎఐఎఫ్‌టియు (ఎన్) రాష్ట్ర అధ్యక్షులు సి.పెద్దన్న, రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్‌బాబులు ఒక ప్రకటన విడుదల చేశారు.

చంద్రబాబు సభ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు కనిగిరిలో ఎన్నికల శంఖరావం సభ జరగనుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను పరుచూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావుతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి జనార్ధన్ రావు గురువారం పరిశీలించారు.

మాట్లాడుతున్న టిడిపి నేతలు

కందుకూరు : నేడు ప్రకాశం జిల్లా కనిగిరిలో జరిగే నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు పిలుపునిచ్చారు.టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు , ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులతో మీడియా సమావేశం నిర్వహించారు. చంద్రబాబు సభకు కార్యకర్తల తరలింపుపైచర్చించారు. కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వేముల గోపాలరావు, నార్నె రోశయ్య, మాదాల లక్ష్మీ నరసింహం, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

సమావేశానికి తరలిన నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి ప్రతిష్టాత్మకంగా రానున్న 2 నెలల పాటూ నిర్వహించనున్న జయమో బిసి కార్యక్రమం విజయవంతం చేసేందుకు బిసి నేతలతో గురువారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కందుకూరు నుండి రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి చిలకపాటి మధు బాబు, పట్టణ బిసి సెల్ ఉపాధ్యక్షులు గుమ్మా శివ, నియోజకవర్గ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షరీఫ్, బిసి నాయకులు నందికనుమల లక్ష్మణ్, పాలేపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదార హక్కుల దినోత్సవం నిర్వహించారు. జిల్లా వినియోగదారుల వివాదాల కమిషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షురాలు డి. శ్రీదేవి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వస్తువులను కొనేటప్పుడు తప్పకుండా బిల్లు తీసుకోవాలన్నారు. వినియోగదారుల వివాదాల కమిషన్ సభ్యురాలు డాక్టర్ ఎస్ ఏ సమీం, కమిషన్‌సభ్యులు వై.సుందర్రావు మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ అధ్యక్షత వహించారు వినియోగదారి క్లబ్ కన్వీనర్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర మాట్లాడారు. ఈ అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్ శంకర్రావు, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ కే సుజాత ఉన్నారు.

సచివాలయ ఉద్యోగి మృతి

గుడ్లూరు : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన గుడ్లూరు మండలం మోచర్ల సచివాలయం ఉద్యోగి డిజిటల్ అసిస్టెంట్ ఉలవపాడు కు చెందిన కీర్తి కష్ణ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలు పాలు కావడంతో ఒంగోలు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. సచివాలయంలో విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఉలవపాడు వెళ్తుండగా బుధవారం ప్రమాదం జరిగింది.

నేడు 'చలో విజయవాడ'

నెల్లూరు : సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె కార్యక్రమంలో భాగంగా నేడు చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెఏసి నాయకులు పేర్కొన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం విజయవాడలోనే ఎస్‌పిడి కార్యాలయాన్ని ముట్టడించి సమగ్ర శిక్ష ఉద్యోగులు యొక్క బలం ఏంటో నిరూపించుకోవాలని పిలుపు నిచ్చారు. సమస్యలు పరిష్కరించాలని పలు మార్లు వినతిపత్రాలు అందజేసి స్పందన రాకపోవడంతో సమ్మె బాట పట్టిన ఉద్యోగులను అధికారులు బెదిరించడం దారుణ మన్నారు. స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు కేజీబీవీ మహిళా ఉపాధ్యాయుల మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు.

కార్మికులు, ఉద్యోగులతో చెలగాటమాడే

ప్రభుత్వాలు మనుగడ సాగించలేవు..

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు - చట్టం ప్రకారమే అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు : కార్మిక వర్గంతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఏవి మనుగడ సాగించలేవని, కాలగర్భంలో కలిసిపోవాల్సిందేనని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు హెచ్చరించారు. గురువారం నగరానికి వచ్చిన ఆయన ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు చట్టం ప్రకారం సమ్మె చేస్తున్నారన్నారు. వారు డిమాండ్లు పరిష్కరించాలని అనేకసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. విధి లేని పరిస్థితుల్లోనే అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెలోకి దిగారన్నారు. వెంటనే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను డిస్మిస్ చేసే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా ఈ సమ్మె కొనసాగుతుందన్న విషయం గుర్తించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి చట్ట వ్యతిరేకంగా డిస్మిస్ చేయాలంటే ఆ డిస్మిస్ చేసిన కాగితాలు నాలుక గీసుకోవడానికి కూడా పనికిరావన్నారు. వాటిని తగుల పెడతామని ఆయన స్పష్టం చేశారు. 2003లో లక్ష మందిని తొలగిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత ప్రకటిం చారన్నారు. ఆ ప్రకటనపై సుప్రీం కోర్టుకు వెళ్ళగా స్పందించిన అత్యున్నత న్యాయం స్థానం ప్రభుత్వానికి డిస్మిస్ చేసే అధికారం లేదని, చట్ట ప్రకారం వారు సమ్మె చేస్తుంటే తొలగించే హక్కు ప్రభుత్వానికి లేదని తీర్పునిచ్చిన విషయం గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు, యూనియన్లు పెద్ద ఎత్తున తరలి వచ్చి అంగన్‌వాడీలకు తమ సంఘీభావాన్ని తెలియజేస్తారన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరానికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దుగ్గిరాల సూరిబాబు, సుదర్శన్ రెడ్డి , శివ ప్రసాద్, యూనియన్ సభ్యులు పాల్గొని సంపూర్ణమైన మద్దతును ప్రకటించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్ ,నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, జిల్లా ఆటో కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎం.సుధాకర్ ,అంగన్వాడీ యూనియన్ నాయకులు కామాక్షమ్మ ,రజిని, మల్లెమ్మ ,రమాదేవి, సుమతి, ఉషా ,కల్పన, నాగభూ షణమ్మ, రత్నమ్మ, శాంతమ్మ, హారతి ఉన్నారు.

కందుకూరు : కందుకూరు అంగన్‌వాడీ పాజెకులోని అంగన్‌వాడీలు టీచర్లు, ఆయాలు గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని ప్రాజెక్టు అధ్యక్ష కార్య దర్శులు రాజేశ్వరి, రహమతున్నిసా ,సరస్వతి , కేశవ కుమారి ,జయలక్ష్మివినతి పత్రం అందజేశారు. ప్రాజెక్టు కమిటీ నాయకులు సరస్వతి మాట్లాడారు. ప్రభావతి, అనురాధ, ఉమామహేశ్వరి అంగన్‌వాడీ ఆయాలు టీచర్లు పాల్గొన్నారు. ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం అంగన్వాడీ నాయకులతో చర్చలు జరపాలని తెలిపారు.

కందుకూరులో

'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి -పొదలకూరు : జన్మనిచ్చిన సొంత మండలానికి సాగునీరు ఇవ్వలేని వ్యవసాయ శాఖ మంత్రి మనకెందుకంటూ మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని మొగ ళ్లూరులో 'బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ మొదటి పంటకే నీరు ఇవ్వకపోవడంతో మొగళ్లూరు నుంచి మరుపూరు వరకు బీడు భూములు కనిపిస్తున్నయన్నారు. కండలేరు లిఫ్ట్ ఆన్ చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కనుపర్తి గ్రామానికి చెందిన 41 మంది గిరిజనులు ఈ సందర్భంగా సోమిరెడ్డి కలిసి, తమకు తుఫాను నష్టపరిహారంగా బియ్యం మాత్రమే అందించి నగదు ఇవ్వలేదని తమ గోడును వెల్లబోసుకున్నారు. టిడిపి రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి ,మలిరెడ్డి చిన్న ఓబుల్ రెడ్డి, గజ్జల వెంకటేశ్వర్లు, పలుకూరు.పాపిరెడ్డి,దశరథ, కూకట్ల.వెంకటేశ్వర్లు, రమణయ్య, మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు , అక్కెం సుధాకర్ రెడ్డి, పులిపాటి వెంకటరత్నం నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, ఎస్.కె జమీర్ బాషా, భాస్కర్‌రెడ్డి, మదిరెళ్ల నరసింహులు, వి. రామకష్ణ, అలుపూరు శ్రీనివాసులు, వెన్నపూస రాజారెడ్డి, పిన్నెల ప్రభాకర్ ఉన్నారు.

నెల్లూరు సిటీ : టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మాటలు కాకుండా చేతల్లో చూపించి.. నెల్లూరు నగరానికి అభివద్ధికి బాటలు వేశారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 51 డివిజన్ కపాడిపాళెం, 54వ డివిజన్ వెంకటేశ్వరపురంలో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి గురువారం ఆయన పర్యటించారు. నారాయణ విద్యసంస్థల జిఎం విజయ భాస్కర్ రెడ్డి,51వ డివిజన్ ఇంచార్జ్ ప్రశాంత్,అధ్యక్షుడు ప్రశాంత్, ఆరవ కిషోర్, బూత్ కన్వీనర్లు...దాడి భాస్కర్,ఇందిరావతి,రాజేష్, హెంద్రి, అశోక్,ప్రేమ్ ఉన్నారు.

పొదలకూరులో...

మద్యం బాటిళ్లు పట్టివేత

గుడ్లూరు : గుడ్లూరు మండలం, స్వర్ణజపురం గ్రామంలో అక్రమంగా అమ్ము తున్న బ్రాందీ సీసాలను పోలీసులు మెరుపు దాడి చేసి గురువారం స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా బ్రాందీ వ్యాపారం చేస్తున్న సాల్మన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేదలకు దుస్తులు పంపిణీ

కందుకూరు : పేదల ఆకలితీర్చే దిశగా పయనిస్తూ మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో గురువారం ఆసొసైటీ ఫౌండర్ పొత్తూరి వెంకట గౌతమ్ శివతేజ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో పట్టణంలోని కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల ఆశ్రమంలోని ఆడ పిల్లలకు వస్త్రాలు పంపిణీ చేశారు. భోజనం, మధిర ఆదరణ అనాథ వద్ధాశ్రమంలో ఉన్న వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే యాచకులకు మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహ్రదయ శ్రీ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ల క్రష్ణ, మణికంఠ పాల్గొన్నారు.

ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డికి ధన్యవాదాలు

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి కందుకూరు పట్టణ సెక్రటరీగా ఆది ఆంధ్ర కాలనీ నివాసి ఉచ్చులూరి రవీంద్ర నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. నాకులు గడ్డం.విజయకుమార్, ఉచ్చులూరి రమేష్, సూరపోగు రాజశేఖర్, గంధం సన్నీ, తొండల ఆదాము, రొడ్డా.సుదర్శనం, ఎండ్లూరి నాగరాజు, పేమల మోహన్, ఉచ్చులూరి తిరుపాలు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

కందుకూరు : నాయీబ్రాహ్మణుల సంక్షేమ కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, పార్లమెంటు నాయీబ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ నాదెండ్ల మధు, కో-కన్వీనర్ బల్లిపల్లి రమేష్ ,ద్రోణాదుల చిరంజీవి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. టిడి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం గూరించి, వై.సి.పి ప్రభుత్వంలో జరిగిన అన్యాయం గురించి వివరించారు. నాగేశ్వరరావు, శివరాం మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కొచ్చర్ల శ్రీనివాసులు, ద్రోణాదుల వెంకటేశ్వర్లు, పాకాల మల్లికార్జున, పేర్నమిట్ట శ్రీనివాసులు(పోకూరు), నాదెళ్ల శ్రీనివాసులు, పొత్తూరి బ్రహ్మానందం, నాదెండ్ల మనోజ్ కుమార్, బల్లిపల్లి మహేష్ , బల్లిపల్లి మాల్యాద్రి ఉన్నారు.

వైసిపిలో చేరిన టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : టిడిపికి కంచుకోటగా ఉన్న మల్లికార్జునపురం పంచాయతీలో వైసిపి పాగా వేసింది. వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపిటిసి బల్లి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో 25 టిడిపి కుటుంబాలు గురువారం వైసిపిలో చేరాయి. వీరికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి ఆవిర్భావం నుంచి మల్లికార్జునపురం పంచా యతీలో ఆ పార్టీకి ఎదురు లేదు.2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ప్రత్యేక దష్టి సారించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వైసిపికి ఎదురు లేకుండా పోయింది.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైసిపి మెజారి టీ సాధించడమే కాకుండా అటు పంచాయతీని, ఇటు ఎంపిటిసి స్థానాలను కైవసం చేసుకొంది. ఎంపిటిసి, గ్రామ పంచాయితీ ఎన్నికల్లో టీడీపీకి ఘోర పరాజయం పాలైంది. మల్లికార్జునపురం టిడిపి కోటను బద్దలు కొట్టి వైసిపి జెండా ఎగురవే యడంలో శంకరయ్య గౌడ్ అనుసరించిన వ్యూహం ఫలించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో టిడిపి గట్టి షాక్ తగిలినట్లు అయింది.

భూ హక్కుల యాజమాన్య చట్టాన్ని రద్దుచేయాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని పలువురు న్యాయవాదులు గురువారం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుని కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూమి హక్కుల యాజమాన్య చట్టం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, ఆ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ తో నాగేశ్వరరావును కలిసి మద్దతు కోరారు.ఆ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుం దని ఆందోళన వ్యక్తం చేశారు. భూమి హక్కుల యాజమాన్య చట్టం అంశంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, చట్టాన్ని రద్దు చేసేలా తమకు మద్దతు ఇవ్వాలని న్యాయ వాదులు ఇంటూరి నాగేశ్వరరావును కోరారు. నాగేశ్వరరావు బదులిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా కషి చేస్తానని హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. మల్లికార్జునరావు, సెక్రెటరీ ఎస్.పవన్ కుమార్, న్యాయవాదులు బెజవాడ కష్ణయ్య, వలేటి శ్రీధర్ నాయుడు, చిడిపోతు హరికష్ణ, బి.వి మురళీకష్ణ, కే. మల్లికార్జునరావు, బి. వెంకటేశ్వర్లు, పి.సంపత్ కుమార్, పి.రాఘవేంద్రరావు, షంషుద్దీన్ ఉన్నారు.

సావిత్రిబాయి ఫూలేకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు నిమ్న వర్గాల చదువు హక్కులకోసం జీవిత చరమాంకం వరకు పోరాడిన సావిత్రి భాయి పూలే జయంతి స్థానిక ఎఫ్ 3 రెస్టారెంట్ లో జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ ధమ్మ చక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగింఇ. ధమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు గాండ్లహరిప్రసాద్ అధ్యక్షత వహించారు. జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ భారత సమాజం వెలివేసిన నిమ్న వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన సావిత్రి భాయి పూలే భావ జాలంతో సమాజం చైతన్యం కావాలన్నారు. అల్లు వెంకటేశ్వర్లు, చనమాల కోటేశ్వరరావు, పాలేటి సుచరిత, గోపనబోయిన నర్సయ్య, ముతకాని లక్ష్మి నారాయణ, గేరామనోహర్, షేక్ హమీద్, షేక్ మహబూబ్ బాషా ,ఉచ్చులూరి రవీంద్ర ముప్పవరపు రమేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి స్పాట్ క్యాంప్

కందుకూరు : ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం మొదటి సంవత్సరపు స్పాట్ వ్యాలువేషన్ క్యాంపు టీ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేటి నుంచి ప్రారంభమవుతుందని ప్రిన్సిపాల్, డా.రవి కుమార్ తెలిపారు. ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం : నారాయణ

నెల్లూరు అర్బన్ : రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమిని గెలిపించుకుని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం పలువురు జనసేన నాయకులు పొంగూరు నారాయణ క్యాంప్ ఆఫీసులో ఆయన్ను కలిశారు. చిరంజీవి యువత నాయ కులు, జనసేన నాయకులు కలిశారు. పొంగురు నారాయణ మాట్లాడారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు, జనసేన సీనియర్ నాయకులు ఏటూరి రవికుమార్ ఉన్నారు.

జనం కోసం 'జనసేన'

నెల్లూరు అర్బన్ : ప్రజలు జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వాన్ని కోరు కుంటున్నారని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నగరంలోని చిన్న బజార్ లో ఆయన జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో కలిసి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన నాయకులు అజయ్ బాబు , శ్రీనివాస్ ముదిరాజ్ ఉన్నారు.

బిజెపికి నళిని దేవి రాజీనామా

ప్రజాశక్తి -కందుకూరు : బిజెపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్నం నలినీ దేవి ఆ పార్టీకి రాజీనామా చేశారు. గురువారం ఆమె ఇక్కడ మాట్లాడారు. ఈనెల 5వ తేదీ చంద్రబాబు నాయుడు సమక్షంలో కనిగిరి సభలో టిడిపిలో చేరుతున్నట్లు చెప్పారు.

ఆత్మకూరులో

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-కావలిరూరల్

మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మె 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పట్టణంలో మున్సిపల్ అధికారులు పోటీ కార్మికులను తీసుకొచ్చి పారిశుధ్య పనులు చేపిస్తుండగా సిఐటియు, ఏఐటియుసి కార్మికులు పోయి అడ్డుకొని ట్రాక్టర్‌ను నిలిపివేయడం జరిగింది. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేసి కార్మికులను పోలీసులు స్టేషన్‌కు తరలించడం జరిగింది. గంట తరువాత వదిలి వేయడం జరిగింది. అనంతరం స్టేషన్ ముందు సిఐటియు, ఏఐటియుసి యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిడదల మహేష్, ఆది నారాయణ, గుంజి కిషోర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను నాలుగున్నర సంవత్సరాలుగా పరిష్కరించకుండా కాలయాపన చేసినందున సమ్మె చేపట్టవలసి వచ్చిందన్నారు. పది రోజులుగా రాష్ట్రవ్యాప్త సమ్మె జరుగుతుందని ప్రభుత్వం కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపోగా అధికారులు పోటీ కార్మికులను దింపి పనులు చేయిస్తుండడం చాలా దుర్మార్గమని పోటీ కార్మికులను అడ్డుకున్న కార్మికులను పోలీసులు అక్రమంగా పోలీస్ స్టేషన్ లకు తరలించడం ప్రభుత్వం పరిపాలన పోలీసు పరిపాలనగా ఉందన్నారు. న్యాయం అడిగితే సమస్యల పరిష్కారం కోసం పోరాడితే అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణిచివేయాలని చూడడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కావలిరూరల్‌లో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం డిమాండ్లతో సిఐటియు యూనియన్ పిలుపుమేరకు ఆత్మకూరు పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట పదవరోజు సమ్మెలో పాల్గొని సమాన పనికి సమాన వేతనం, ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులు పర్మినెంట్ చేయాలని నినాదాలు చేస్తూ సమ్మె ఉధతం చేస్తున్నారు. కార్మికులకు మద్దతుగా సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, సిఐటియు గౌరవాధ్యక్షులు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు , మద్దతు తెలుపుతూ ప్రతినిత్యం వారి సమ్మెలో పాల్గొని వారికి మద్దతుగా పాల్గొంటున్నారు. ఆత్మకూరు పట్టణంలో చెత్తను తరలిస్తున్న ప్రైవేట్ వ్యక్తులను సిఐటియు నాయకులు ఆధ్వర్యం లో వారిని అడ్డుకొని పనులు నిలిపివేశారు . అనంతరం ఆత్మకూరు నాగయ్య మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తానంటూ ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటిన సీఎం జగన్ వారికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. పెరుగుతున్న జనాభా, పట్టణ విస్తరణతో కార్మికులపై పని ఒత్తిడి పెరుగుతుందని అన్నారు పెరిగిన పని ఒత్తిడికి తగ్గట్లుగా వేతనాలు పెంచకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇకనైనా కార్మికుల ఘోష విని వారికి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు నాగేంద్ర , రిజ్వాన్, గురవయ్య , చిన్న, చారుహాన్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని , వాటిని సద్వి నియోగం చేసుకోవాలని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. దేవసేనమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం పట్టణంలోని జనతా రైతు బజార్ , సిండికేట్ ఫార్మర్ సొసైటీ , గ్రోమోర్ అంజనా అగ్రి క్లినిక్, జై కిసాన్ షాపులలోని రికార్డులను ఎరువుల నిల్వలు , రిజిస్టర్లను తనిఖీలు చేశారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని 64 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తక్కువ ధరకు అమ్మ రాదని అలాగే యూరియా ఎప్పటికప్పుడు జరుగుతుందన్నారు. యూరియా కోసం ఆందోళన చెందొద్దని , క్రమం తప్పకుండా నిల్వలు అన్ని ఆర్.బి.కెలలో ప్రయివేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, కె.కిషోర్ బాబు , సిండికేట్ ఫార్మర్ సొసైటీ ఛైర్మన్ సానా, వేణుగోపాల్ రెడ్డి, ప్రయివేట్ డీలర్లు పాల్గొన్నారు.

దుకాణాలను పరిశీలిస్తున్న దృశ్యం

విజిలెన్స్ అధికారుల విచారణ

ప్రజాశక్తి-ఉదయగిరి: జగనన్న కాలనీలో హౌసింగ్ శాఖలో పత్రికలో వచ్చిన అవినీతి ఆరోపణలపై గురువారం రాష్ట్ర విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా హౌసింగ్ శాఖ ఇఇ భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ వార్తాపత్రికలో వచ్చిన కథనాల మేరకు విచారణలో భాగంగా వచ్చామని కొండాయపాలెం పంచాయతీలోని గంగిరెడ్డిపల్లిలో పటిష్టంగా చేపడుతున్న జగనన్న కాలనీలపై తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన అవినీతి ఆరోపణపై విచారణ జరిపించి రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ విజిలెన్స్ అధికారులకు నివేదికను అందజేస్తామన్నారు. అనంతరం రెండు జిల్లాల క్వాలిటీ కంట్రోల్ అధికారులతో జగనన్న కాలనీలో జరుగుతున్న నిర్మాణాలపై క్వాలిటీ కంట్రోల్ పరికరములతో పరీక్షించి నివేదికను తయారు చేస్తామన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ డిఇ చంద్రశేఖర రావు, జిల్లా హౌసింగ్ ఇఇ దయాకర్, డిఇ రామకష్ణ, క్వాలిటీ కంట్రోల్ చైతన్య పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో మేట్లదే కీలక పాత్ర

ప్రజాశక్తి-సీతారామపురం:: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహణలో మేట్లదే కీలకపాత్రని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ భార్గవి అన్నారు.గురువారం స్థానిక ఉపాధి హామీ కార్యలయంలో ఉపాధి హామీ మేట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతీఒక్క లబ్ధిదారునికి నిర్దేశిత పనిదినాలు కల్పించడమే కాకుండా కనీసం వేతనం గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎపిఒ సుభాషిణి, ఈసి సువార్తయ్య, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో పసుపులేటి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి-బిట్రగుంట: పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ కావలి నియోజకవర్గం బోగోలు మండలంలోని తీరప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో బూత్ లెవెల్ కమిటీలను ఏర్పరచుకునేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నామని. గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మీ వెంటే మేమున్నామంటూ హామీ ఇస్తున్నారు తెలిపారు. గ్రామాల్లో నిస్వార్థంగా పి,ఎస్, ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేసిన సేవ అభివద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వీధి దీపాలు, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించడం, మిచౌంగ్ తుపాన్ సమయంలో జనరేటర్లు పెట్టి మరి మంచినీరు అందించడం, కరోనా కష్టకాలంలో ప్రతి ఒక్కరికీ నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం, పేదవారందరికీ అండగా ఉండడం వంటి కార్యక్రమాలు ప్రజలకు సేవలు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వర్లు ,ప్రత్యూష, కష్ణ, సుపులేటి సుధాకర్ యూత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె..

ఆత్మకూరులో

ఇందుకూరుపేటలో

కోవూరులో

ఉదయగిరిలో

కావలిరూరల్‌లో

రాపూరులో

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

తమ న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం 24వ రోజుకు చేరింది. పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు తమకు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని తదితర డిమాండ్లతో అంగన్వాడీలు నినాదాలతో హోరెత్తించారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి రాధమ్మ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంతవరకు తమ పోరు ఆగదని తెలిపారు. కార్యక్రమంలో సెక్టర్ లీడర్లు అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తుళ్లూరు గోపాల్, రైతు సంఘం నాయకులు జొన్నలగడ్డ వెంకమ రాజు, సుబ్బా రావు, కోవూరు అంగన్వాడీ నాయకులు. సుజాతమ్మ. జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్

అంగన్‌వాడీ కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె నేడు 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కష్ణమోహన్ మాట్లాడుతూ 24 రోజుల నుంచి అంగన్‌వాడీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం చాలా అన్యాయమని అన్నారు. వారి సమస్యలు పరిష్కరించకపోగా నోటీసులు ఇచ్చి బెదిరింపులకు గురి చేయడం ప్రభుత్వం మానుకోవాలని తెలిపారు. మహిళలు రోడ్డెక్కి న్యాయం కోసం పోరాడుతుంటే అక్కాచెల్లెళ్ల పాలనని చెబుతూ అక్క చెల్లెమ్మలను ఈ ప్రభుత్వం మోసగిస్తుందన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు టి రఘురావమ్మ, సుభాషిణి, విజయలత, పెంచలమ్మ, వజ్రమ్మ, తోపాటు పెద్ద సంఖ్యలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

అంగన్వాడీల 24వ రోజు సమ్మెలో అంగన్‌వాడీలు మోకాళ్లపై బైఠాయించి తమ సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. 24రోజులుగా ఆందోళన చేపడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం బాధాకర మన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల చాంద్ బేగం, రమాదేవి, తదితర కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రాపూరు

కార్యక్ర ˊమంలో ఎం.పుల్లయ్య,, పి.శ్రీనివాసులు, అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకురాలు ప్రమీల, జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–ఇందుకూరుపేట

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 24వ రోజు సమ్మెలో భాగంగా వర్కర్లు సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవి ప్రసాద్ పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం నాయకులు మైపాటి కోటేశ్వరరావు, మండల సిఐటియు అధ్యక్షులు ఎస్.కె చాన్ బాషా, దయాసాగర్, మాలాద్రి, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

పింఛన్ అందజేస్తున్న దృశ్యం

కొత్త పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు: రాష్ట్రంలోని అవ్వ, తాతలకు పింఛనుదారులకు విడతలవారీగా పింఛన్ పెంపు చేస్తామని మాట ఇచ్చి నెరవేర్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పెన్షన్ల పెంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1000 రూపాయల నుంచి 3వేల వరకు పెన్షన్ పెంచిన ఘనత దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేదని మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్కడే నన్నే ఉన్నారు. .కార్యక్రమంలో ఎంపీడీఓ చేవూరు శ్రీదేవి, తహశీల్దార్ ఎన్.మల్లికార్జునరావు, ఎంపీపీ గవదకట్ల వెంకట లక్ష్మమ్మ, మాజీ ఎఎంసి ఛైర్మన్ అలీ అహ్మద్, మండల కన్వీనర్ తిరుపతి నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు, దాసరి బాబయ్య, బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు అధికారులు, కొండిపోగు దిలీప్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం .

సంగంలోని తుంగ దయాకర్ రెడ్డి కళ్యాణ మండపం లో పెంచిన పెన్షన్ల పంపిణీ కార్రయమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ గోపి, వైసిపి మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, పడమటి పాలెం సర్పంచ్ కోటంరెడ్డి బాలకష్ణారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, వైసీపి నాయకులు రఘునాథరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలో పెరిగిన పెన్షన్లను గురువారం స్థానిక ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మాటపై నిలబడి అధికారం చేపట్టగానే పెన్షన్లను రూ.2500కు పెంచారన్నారు. ప్రతేడాది పెంచుకుంటూ పోతూ ప్రస్తుతం మూడు వేలకు పెంచడం జరిగిందన్నారు. కొత్తగా మంజూరైన 90 పెన్షన్లతో కలిపి రూ.3వేల వంతున వద్ధులకు ,వితంతువులకు, ఒంటరి మహిళలకు, పంపిణీ చేశామన్నారు వికలాంగులకు అర్హతను బట్టి ఐదు వేల వరకు అందించామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, ఎంపీపీ పద్మజా రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, పెద్ద సంఖ్యలో పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

ఎన్నికల ముందు ఇచ్చిన వద్ధాప్య పెన్షన్ రూ.3వేలు ఇచ్చిన హామీని నెరవేర్చిన సిఎం జగన్మోహన్ రెడ్డి అని కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు . బోగోలు మండలం సి ,ఆర్, పాలెం లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ .వద్ధాప్య పెన్షన్ ను దేశంలోనే అత్యధికంగా రూ. 3 వేలకు రూపాయలను ఈ నెల నుంచి అమలు చేస్తారని తెలిపారు.కార్యక్రమంలో ఆప్ కాపు ఛైర్మన్ కొండూరు అనిల్ బాబు, మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, కావలి ఏఎంసీ ఛైర్మన్ ,జెడ్‌పిటిసి సభ్యులు కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్‌ను వినియోగదారులు ఉపయోగించుకోండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఈనెల 5వ తేదీ ఉదయం 11:30 నుంచి 1:30 వరకు ఆత్మకూరు విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ కనెక్షన్లు బిల్లులు పరిష్కారం కానీ పలు సమస్యలపై అవగాహన పరిష్కార మార్గం చూపే -ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నారని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు ఇటువంటి మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

పేదల ప్రభుత్వం వైసిపి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: పేదల ప్రభుత్వం వైసిపి అని ఇందుకూరుపేట మండల అధ్యక్షులు మరియు కోపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ మావులూరు శ్రీనివాసులరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కుడితిపాలెం గ్రామంలోని మత్స్యకార సొసైటీ సభ్యులకు సబ్సిడీతో మూడు టీవీఎస్ బైక్‌లను పంపిణీ చేశారు. అనంతరం రాముడుపాలెం పల్లిపాలెం గ్రామంలో కొత్తగా మంజూరైన రైస్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకు సంబంధం ప్రజలందరకి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. తమకు తమ మండల ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే తమ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సమస్యకు పరిష్కారం చూపుతున్నారన్నారు.

ఔషధ మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు: నేషనల్ మెడిషన్ ప్లాంట్స్ బోర్డు సహకారంతో ఫడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డీసిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సుప్రజా కు గురువారం సంస్థ డైరెక్టర్ పివి రమణయ్య ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 24గ్రామ పంచాయతీలకు 30వేలు ఔషధ మొక్కలు పంపిణీ చేశామన్నారు. మొక్కలు పంపిణీకి సహకరించిన పంచాయతీ కార్యదర్శులకు కతజ్ఞతలు తెలియజేశారు.

ఎరువుల దుకాణంలో అధికారి

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-కొడవలూరు :మండలంలోని నార్త్ రాజుపాలెంలోని ఎరువుల దుకాణాలను ఎఒ సిహెచ్ లక్ష్మి గురువారం తనిఖీ చేశారు. దుకాణాలలోని ఎరువులు స్టాక్ రికార్డులను పరిశీలించారు. రిజిస్టరులో ఎరువుల నిల్వలు వాస్తవ ఎరువుల నిల్వలు వ్యత్యాసాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణదారులు ఏ రోజు జరిగిన విక్రయాలను ఆ రోజే ఆన్ లైన్ లో అప్డేట్ చేయాలని చెప్పారు. రైతులకు అవసరమైన ఎరువులను ఆర్బికే లలో కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అధిక ధరలకు ఎవరైనా విక్రయిస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

క్యాలెండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి: బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి(బీస్) కావలి, ఎనిమిదవ వార్షికోత్సవ 2024 క్యాలెండరును గురువారం కావలిలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ వైద్యులు, ఎన్.ప్రభాకర్ నాయుడు ఆవిష్కరించారు. ఈ సమావేశానికి బీస్ కావలి వ్యవస్థాపకులు, అధ్యక్షులు నాగిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి బీస్ గౌరవ సలహాదారులు తోట వెంకటేశ్వర్లు, బీస్,గౌరవ అధ్యక్షులు నరసయ్య, బీస్, కావలి కార్యదర్శి బండి కోటి చలపతిరావు, ట్రెజరర్ నాగిశెట్టి వెంకట సతీష్,క్యాలెండర్లు పంపిణీ చేశారు.

పంచాయతీ అభివృద్ధిపై సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలోని శకునాలపల్లి గ్రామపం చాయతీ అభివద్ధిపై సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి మాట్లా డుతూ నేడు రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు అభివద్ధి పథం లో నడుస్తున్నాయని ప్రజలు సహకరించి ఇంటి పన్నులు చెల్లింపుకూ సహకరించాలని కోరారు. పథకాలు ప్రతి ఒక్కరీ ముంగిట చేర్చాలని వాలంటీర్లకు తెలిపారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కరిముల్లా, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

సహాయ సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం శాంతినగర్ పరిధిలో నివాసముంటున్న మిచౌంగ్ తుపాన్ బాధిత గిరిజన కుటుంబాలకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తక్షణ సహాయ సామగ్రిని పంపిణీ చేశారు. మిచౌంగ్ తుపాన్ కారణంగా తమ గుడిసెలలో నీళ్ల చేరడంతో 9 గిరిజన కుటుంబాలవారు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లి, నీరు తగ్గడంతో తిరిగివచ్చారు. వారికి ఆర్‌డిఒ వి కె శీనానాయక్ ఆదేశాల మేరకు టార్పాలిన్లు, సబ్బులు, పేస్టులు, నూనెలు, శానిటరీ కూడిన హైజిన్ కిట్లను అంద జేశారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ, మిచౌంగ్ తుపాను బాధితులైన పలు కాలనీలకు గిరిజనులు ప్రభుత్వం సట్రిక్షన్ పునరావాస కేంద్రాలకు తరలించబడ్డారని తెలిపారు. అనంతరం తమ ఇళ్లకు చేరగానే వారికి రెడ్ క్రాస్ తక్షణ సహాయ సామగ్రిని అంద జేశామన్నారు. తమ గుడిసెలు నీటిలో మునిగిన వారు, నీరు తగ్గడంతో తిరిగివచ్చిన వారికి ఈరోజు సామగ్రిని అంద జేశామన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి :ఈనెల 7వ తేదీ నుంచి పదవ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్న కావలి గ్రామ దేవత నడివీధి పోలేరమ్మ జాతర మహోత్సవం సిద్ధమైంది. 14 సంవత్సరాల తర్వాత మూడేళ్ల క్రితం జరిగిన జాతర మహోత్సవాలను మరల నిర్వహించేందుకు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన గత 15 రోజులుగా పాత ఊర్లోని పోలేరమ్మ అరుగు వద్ద కావలి పెద్దలందరిని సమీకరింపజేసి కావలి సంక్షేమం కోసం జాతర మహోత్సవం భారీగా నిర్వహించేందుకు నడుము కట్టారు. ప్రతి రోజూ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు . ప్రారంభానికి ఇక మూడు రోజులే ఉండడంతో ఇప్పటికే జాతర నిర్వహించే పోలేరమ్మ అరుగువద్ద పరిసరాలు పండగకళను సంతరించు కున్నాయి.

బహుమతి అందజేస్తున్న దృశ్యం

ఘనంగా "లూయిస్ బ్రెయిలీ" జయంతి

ప్రజాశక్తి-కావలి :"లూయిస్ బ్రెయిలీ" జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణ తుమ్మలపెంట రోడ్డు చాపల మార్కెట్ పక్కన గల భవిత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కావలి డి.ఎస్.పి వెంకటరమణ పాల్గొన్నారు. కావలి ఎం.ఈ.ఓ.లు గోవిందయ్య, కావలి,వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు. ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. తదుపరి దాత పెళ్లూరు. భవిష్య సాకారంతో వికలాంగ విద్యార్థులకు ఏర్పాటుచేసిన కాపర్ (రాగి)గ్లాసులు, స్టీల్ ప్లేట్లు అందజేశారు. అమ్మ, నాన్న ఫౌండేషన్ అధ్యక్షులు మంగళగిరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో డి.ఎస్.పి. వెంకటరమణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా అంధుల విద్యాప్రదాత లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హంజాహుస్సేన్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ హంజా హుసేనినీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఉదయగిరి సర్పంచ్ ఉప సర్పంచ్ జిల్లా వక్స్ బోర్డ్ డైరెక్టర్ ఆయనను కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

CHANGE OF NAME

I, RATHIKINDHI VENKATA SUBBARAO (Old Name) Bearing Passport No. L9979581 resident of Flat No. 503, Vasavi Heights, Brahmana Veedi, Near Satyanarayana Swamy Temple, Santhapeta Nellore-524001, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **RATIKINDI VENKATA SUBBA RAO S/o RATIKINDI GURAVAIAH (New Name).**

CHANGE OF NAME

I, RATIKIDI VIJAYA LAKSHMI (Old Name) Bearing Passport No. L9981224 resident of Flat No. 503, Vasavi Heights, Brahmana Veedi, Near Satyanarayana Swamy Temple, Santhapeta Nellore-524001, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **RATIKINDI VIJAYA LAKSHMI W/o RATIKINDI VENKATA SUBBA RAO (New Name).**

బాండు పోయినది

నవులూరు మహాలక్ష్మిదేవి, భర్త ప్రసాద్ రావు, 27/1/606, బాలాజీనగర్, నెల్లూరు, అను నా భార్య యొక్క ది నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నందు డిపాజిట్ గల **TDR 1048 & 1050 Rs. 94842/-** విలువ గల రెండు బాండ్లు పోయినది. ఎవరికైన దొరికినచో **9346966456** నెంబరుకు తెలుపగలరు. వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
దూర్జటి ప్రసాద్ రావు
27-1-606, బాలాజీనగర్, నెల్లూరు.

Chief Court
BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP NO. 2511 OF 2020

1. Nagaluri Venkateswarulu
2. Nagaluru Pottaiah .....Petitioners

Vs

1. Shaik Rasul .....1st Respondent
2. IFFCO TOKIO General Insurance, Co, Ltd .....2nd Respondent
3. Sri Padmavathi Travels, Rep by Bommi Subbarathnama (Impleaded as per order made in M.p.No.3 of 2022) ...3rd Respondent

TO
Sri Padmavathi Travels, rep by Bommi Subbarathnamma 6th Ward, Mathammagudi Street, Arundhathiwada, Atmakur Village, Nellore Dt, Andhraprasesh, PIN-524322 ....3rd Respondent

Take notice, that the above case is posted to 22.01.2024 at 10.30am before the Hon'ble Chief Judge of Motor Accident Claims Tribunal, Chennai - 104 for your appearance either in person or through pleader without Fail or otherwise the matter will be decided in your absence.

MR. L. MOHAN RAO
Counsel for the Petitioners

MODERN EYE HOSPITAL & RESEARCH CENTRE
POGATHOTA, NELLORE-524003.

NOTICE

Sub:- Case sheet - Disposal - Medical Record Policy - Modern Eye Hospital & Research Centre, Nellore.

As per medical records destruction policy in Modern Eye Hospital & Research Centre, Nellore, it has been decided to discard the inpatient and outpatient Medical Records upto **31st December, 2018 and M.R.No: 0000 to 537199.**

Whosoever interested can contact the medical records department to collect their records with due authorization within **one month** from the date of this notification.

Contact Numbers:
0861-2324868, 2306015, 7386892998.

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
HMOP No. 33 / 2023

ఎదిరీలు :
పసుపులేటి లక్ష్మిరమ్య @ రమ్య,
D/o **మద్దూలూరి శ్రీనివాసులు** – పిటిషనరు
వర్సెస్
పసుపులేటి నాగార్జున,
S/o **సుబ్రహ్మణ్యం** – రెస్పాండెంట్
R/o సరోజినీదేవి స్కూలు దగ్గర, గమళ్లపాలెం వీధి, కోవూరు టౌన్ & మండలం, SPSR నెల్లూరు జిల్లా. Pin : 524137. అనువారికి,

పై నెంబరు HMOP లో పిటిషనర్, పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే08-01-2024 ది** కి వేయబడిన్నది. కావున ఆదినం **ఉదయం 10.30 గంటలకు** మీరు గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు లో హాజరై, మీకుగలఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షములో ఎక్స్ పార్టీగా తీర్మానించ బడును.

వాయిదా తేది: 08-01-2024

ఇట్లు
వి.జయలక్ష్మి, M.A., B.Ed., L.L.B.,
పిటిషనరు తరుపు న్యాయవాది, కావలి.
సెల్ : **9912870673**